జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 25 జనవరి 2026 పేజీలు : 14






2 లో..

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

# కాంగ్రెస్‌కు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి తెలియదు

ప్రధాని చేస్తున్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ అడ్డంకులు

అయోధ్య రామ మందిర దర్శనానికి రాహుల్‌కు ధైర్యం లేదు

రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్

**చౌటుప్పల్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీకి దోచుకోవడం, దాచుకోవడం తప్ప దేశాభివృద్ధి చేయడం తెలియదని రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే, ఆ పనులకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టిస్తూ రాజకీయ దురుద్దేశంతో వ్యవహరిస్తోందని ఆరోపించారు.

చౌటుప్పల్ ...మిగతా 2లో




2 లో..

## సర్వ మత సమ్మేళనం జాన్ పహాడ్ దర్గా

దర్గాను సందర్శించిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

మహోన్నతమైన ఈ దర్గాకు మరో మారు వస్తానన్న మంత్రి

నేడు దీపారాధనతో ఉర్సు ముగింపు



## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఐఏఎస్, ఐపీఎస్‌లు ఆదర్శ వివాహం

**చౌటుప్పల్, జనవరి 24 ( ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎటువంటి ఆడంబరం లేకుండా దండలు మార్చుకొని రిజిస్టర్ కార్యాలయంలో ఆదర్శ వివాహం చేసుకున్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుర్కంటి సుధాకర్ రెడ్డి



కూతురు యువ ఐపీఎస్ అధికారిని శేషాద్రినిరెడ్డి కడప జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ రెడ్డి ని శనివారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ సందీప్ సమక్షంలో వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ డీసీపీగా పనిచేస్తున్న శేషాద్రిని రెడ్డి.. ఐఏఎస్ ట్రైనింగ్‌లో ఉన్న శ్రీకాంత్ రెడ్డి ని వివాహం చేసుకున్నారు. నిరాడంబరంగా చేసుకున్న ఈ వివాహానికి కుటుంబ సభ్యులతో పాటు పలువురు అధికారులు, స్నేహితులు హాజరయ్యారు

2 లో..



## మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మెట్టు దిగివచ్చిన వైన్స్ యజమానులు

ఎమ్మెల్యే చెప్పినట్లే ఒంటిగంటకు ఓపెన్ చేసిన వైన్ షాపులు

మునుగోడు నియోజకవర్గంలో మిగిలింది చౌటుప్పల్ మండలం ఒక్కటే

## రైతుల ఇక్కట్లు తెలిపి... మంత్రిని ఒప్పించిన ఎమ్మెల్యే బిఎల్ ఆర్



10

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి, జనవరి 24( ప్రజా జ్యోతి):**

తెలంగాణలో రెండవ అతిపెద్ద శైవ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, దేవాలయ కార్యవర్గ అధికారి మోహన్ బాబుతో కలిసి శనివారం పరిశీలించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులకు సూచించారు. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వారాల రమేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సర్పంచ్ నేతకాని కృష్ణయ్య , మాదాసు నరసింహ, గడుసు శశిధర్ రెడ్డి, ఎస్సై. పందిరి విష్ణుమూర్తి, నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# సర్వ మత సమ్మేళనం జాన్ పహాడ్ దర్గా

**దర్గాను సందర్శించిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**

**మహోన్నతమైన ఈ దర్గాకు మరో మారు వస్తానన్న మంత్రి**

**నేడు దీపారాధనతో ఉర్సు ముగింపు**

పాలక వీడు, జనవరి 24(ప్రజా జ్యోతి):
పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉర్సు మహోత్సవం లో మూడవ రోజున మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ సైదులు బాబా దర్గాను దర్శించుకోవడం జరిగింది.దర్గా ముజావర్, స్థానిక నాయకులు, అభిమానులు మంత్రికి సాధర స్వాగతం పలుకుతూ గంధం, దటీలతో, పకీరుల బ్యాండ్ మేళంతో దర్గా లోకి తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కుల మతాలకు అతీతమైన జాన్ పహాడ్ సైదులు బాబా దర్గాను దర్శించుకునే అవకాశం నాకు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఆ దేవుని కృప ఉంటే వచ్చే సంవత్సరం కూడా వస్తానని ఆ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఉర్సులో మూడో రోజు అయినందున ముజావర్ సాయంత్రం సైదులు బాబా సమాధుల వద్ద దీపారాధనతో ఉర్సు ముగింపు కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ , ఆర్డీవో శ్రీనివాసులు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, స్థానిక ఎమ్మార్వో కమలాకర్, సిఐ చరమందరాజు, ఎస్సైలు రవీందర్, కోటేష్, బాబు, స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, బెల్లంకొండ నరసింహారావు, శూన్యంపాడ్ సర్పంచ్ నీమా నాయక్, ముజావర్ జానీబాబా, మధు నాయక్ పలు గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి తెలియదు

**ప్రధాని చేస్తున్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ అడ్డంకులు**

**అయోధ్య రామ మందిర దర్శనానికి రాహుల్‌కు ధైర్యం లేదు**

**రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్**

(మొదటి పేజీ తరువాయి)

మండలం కొయ్యలగూడెం గ్రామంలో శనివారం వికసిత్ భారత్?గ్యారంటీ రోజ్‌గార్, ఆజీవిక మిషన్ గ్రామీణ చట్టం?2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ పాల్గొన్నారు. అంత ముందుకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నందుకు వచ్చిన కే. లక్ష్మణ్ కు కొయ్యలగూడెం సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కే. లక్ష్మణ్ మాట్లాడుతూ ... గత ప్రభుత్వాల అనాలోచిత విధానాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ వృత్తులు నాశనం అయి, పేదలు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డా. లక్ష్మణ్ తెలిపారు.కమ్మరి, కుమ్మరి, నేతగీత, చాకలి, మంగలి వంటి వృత్తులు క్రమంగా కనుమరుగవడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా బలహీనపడిందన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ పథకంను అమలు చేస్తోందని, ఈ పథకం ద్వారా 18 రకాల సంప్రదాయ వృత్తుల్లో పనిచేసే కుటుంబాలకు ఉచిత శిక్షణ, ఆధునిక పరికరాలు, రోజుకు రూ.500 భత్యం, రూ.15,000 వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.అదేవిధంగా ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చామని, స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి రూ.12 వేల సహాయంతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాల్లో పారిశుధ్య సమస్యను గణనీయంగా పరిష్కరించామని తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జియో ట్యాగింగ్ ద్వారా పనులపై పర్యవేక్షణ జరుగుతోందని, జనధన్ యోజన ద్వారా నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని చెప్పారు. గత 11 సంవత్సరాల్లో రూ.45 లక్షల కోట్లకు పైగా నిధులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ప్రజలకు చేరాయని డా. లక్ష్మణ్ వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఆయన, భారతదేశంలో ఒక మతానికే కొమ్ము కాస్తూ రాజకీయాలు చేస్తున్నారని, కనీసం కోట్లాది హిందువుల




ఆరాధ్య క్షేత్రమైన అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకునేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, దోనూరు వీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, దూడల బిక్షం, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు కైరం కొండ అశోక్, కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న, గుండ్లబావి సర్పంచ్ నందగిరి వెంకటేష్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, యాస అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మెట్టు దిగివచ్చిన వైన్స్ యజమానులు**

**ఎమ్మెల్యే చెప్పినట్లే ఒంటిగంటకు ఓపెన్ చేసిన వైన్ షాపులు**

**మునుగోడు నియోజకవర్గంలో మిగిలింది చౌటుప్పల్ మండలం ఒక్కటే**

సంస్థాన్ నారాయణపురం,
జనవరి 24, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పినట్లుగానే సంస్థాన్ నారాయణపురం మండలంలో వైన్ షాప్ లను శనివారం మధ్యాహ్నం ఒకటి గంటలకు ఓపెన్ చేశారు. ఎమ్మెల్యే చెప్పిన విధంగా షాపులను ఓపెన్ చేయడంతో తన మాటను నెగ్గించుకున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మినహా ఆరు మండలాలలో వైన్ షాపులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పిన విధంగానే మధ్యాహ్నం ఒకటి గంటలకు షాపులను ఓపెన్ చేస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో మూడు వైన్ షాపుల వద్ద గత వారం రోజులుగా ఎమ్మెల్యే పెట్టిన నియమ నిబంధనలు పాటించాలని ఆయన అనుచరులు సూచిస్తూ వచ్చారు. ఎమ్మెల్యే చెప్పిన ప్రకారం తాము షాపులు నిర్వహిస్తే నష్టాల పాలవుతామని ఆప్కారి శాఖ అధికారులకు తెలిపి రెండు రోజులు షాపులను బందు చేసి నిరసన తెలిపారు. మూడో రోజు ఆప్కారి అధికారులు దగ్గరుండి 10 గంటలకే షాపులను ఓపెన్ చేయించారు. దీనితో ఆగ్రహించిన ఎమ్మెల్యే అనుచరులు గురువారం రోజు షాపులను బందు చేశారు. ఈ విషయాన్ని ఆప్కారి శాఖ అధికారులకు వైన్స్ యజమానులు ఫిర్యాదు చేయడంతో శనివారం ఉదయమే ఆప్కారి శాఖ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బందితో వచ్చి షాపుల వద్ద కాపలా ఉండి ఓపెన్ చేయించిన విషయం తెలిసిందే. కొంత సమయానికి ఎమ్మెల్యే అనుచరులు వచ్చి వైన్స్ యజమానులతో ఆప్కారి శాఖ అధికారులతో వాగ్వాదం చేసి ఎమ్మెల్యే చెప్పిన సమయానికే షాపులు నిర్వహించాలని హెచ్చరికలు జారీ చేశారు. వైన్స్ యజమానులుససే మీరా అనడంతో సాయంత్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైన్ షాపుల ముందు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి పదిమంది మద్యం ప్రియులపై కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైన్స్ యజమానుల ను దారికి తెచ్చుకునే క్రమంలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించినట్లుగా పట్టుబడిన మద్యం ప్రియులు వాపోతున్నారు. వైన్ షాపులకు 100 మీటర్ల దూరంలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు పెట్టడంతో మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. చౌటుప్పల్ మండలంలో మున్సిపల్ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమయపాలనను పాటింప చేస్తారని ఆయన అనుచరులు వివరిస్తున్నారు. ఆప్కారి అధికారులు మాత్రం రూల్స్ ప్రకారం షాపులు నడవాల్సిందేనంటూ వివరిస్తున్నారు.

# దాచారం గ్రామంలో కోతుల పట్టివేత విజయవంతం

**రెండోసారి ప్రత్యేక చర్యలతో కోతులను పట్టించిన సర్పంచ్ కర్నె జ్యోతి విరేశం**



మోత్కూరు జనవరి 24 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం కేంద్రంలోని దాచారం గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతులను దాచారం గ్రామంలో విజయవంతంగా పట్టుకున్నారు. గ్రామ సర్పంచ్ కర్నె జ్యోతి విరేశం, చొరవతో ఇది రెండోసారి కూడా సఫలమైంది. గత కొంతకాలంగా కోతుల బెడదతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సమస్యపై స్పందించిన సర్పంచ్ కర్నె జ్యోతి విరేశం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో కోతుల పట్టివేత కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. గ్రామస్తులు సర్పంచ్ తీసుకున్న చర్యలను అభినందిస్తూ, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇలాంటి చర్యలు కొనసాగించాలని కోరారు.

# డ్రైవర్ను గుర్తిద్దాం - డ్రైవర్ను గౌరవిద్దాం

**కోదాడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ**

**కోదాడ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి)**

:డ్రైవర్స్ డే సందర్భంగా శనివారం కోదాడ ఆర్టీసీ డిపో నందు డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ డ్రైవర్ సోదరులకు గులాబి పువ్వులను అందజేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ. డ్రైవర్ సోదరులు ప్రాణాన్ని ఫణంగా పెట్టి సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్ సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టీసీ లాభదాయకంగా నడవడానికి చేస్తున్నటువంటి వారి కృషికి ప్రత్యేక డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు ఎస్ ఎస్ రావు, శ్రీధర్, మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, డ్రైవర్లు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**టీజేయు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ డిమాండ్**



మోత్కూరు, జనవరి 24 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇప్పటికీ తీరని అన్యాయం జరుగుతోందని, అనేక సమస్యలు ఏళ్లుగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు చెల్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టులకు సమగ్ర హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి. కాజా పసియుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, మోత్కూరు మండల అధ్యక్షులు సోమన్న చారి, చింతల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి ముందుకొచ్చిన స్థల దాతలు.



**నాగారం జనవరి 25 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో మహిళ సంఘం భవన నిర్మాణానికి స్థల ఇవ్వడానికి దాతలు గొప్ప మనసుతో ముందుకు వచ్చారు అని సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. గ్రామ అభివృధి లో భాగంగా 181 గజాల స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చి కడారి నాగయ్య తండ్రి రామయ్య కుమారులు సైదులు సోమయ్య రమేష్ కడారి రమణమ్మ భర్త సోమయ్య కుమార్తెలు నాగేంద్ర కళ్యాణి లకు సర్పంచ్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి లింగారెడ్డి కృష్ణమూర్తి కాసం భిక్షం వార్డు మెంబర్లు రింగు శేఖర్ బుసబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యా న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గుండాల, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలో సత్యా న్యూస్ క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి శ్రీనివాసులు,ఎంపీడీవో చండీరాణి,సీతారాంపురం గ్రామ సర్పంచ్ పద్మ చేతుల మీదుగా క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఏడి శ్రీనివాసులు మాట్లాడుతూ,ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,ప్రకటనలను ప్రజలకు చేరవేసే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న పత్రికల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓఎం ఏ సలీం, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుడుక ఉప్పలయ్య, సీతారాంపురం ఉపసర్పంచ్ మల్లెపాక నరేష్, సంఘ సభ్యులు, సత్యనారాయణ, రమేష్, గోపాల్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఏ ఈ కి వినతి.

నాగారం జనవరి 24 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ వంగూరు దామోదర్ విద్యుత్ ఏ ఈ మహేంద్రనాథ్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం బస్తీ బాట కార్యక్రమం లో భాగంగా గ్రామానికి వచ్చిన విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ గ్రామం లో మొత్తం ఇరవై ఐదు విద్యుత్ స్తంభాలు కావాలని రెండు 25 కెవి ట్రాన్స్ఫార్మర్ లు కావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెంటనే మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి భవానీ ఉపసర్పంచ్ నంగునూరి మంజుల వార్డు మెంబర్ సందీప్ తదితరులు ఉన్నారు.




# 50 కిలోల బియ్యం అందజేత

**ఆలేరు జనవరి 24 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో కందుల నాగయ్య కుటుంబానికి పరిద మల్లయ్య జ్ఞాపకార్ధంగా 50 కిలోల బియ్యం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ రాజబాబు, శ్రీరాముల రాజు, మామిడాల మణికంఠ, ఎర్ర మధు, నరేష్, కిరణ్ ,సంతు పాల్గొన్నారు.



# ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేది డ్రైవర్లే

## డిపో మేనేజర్ శ్రీనివాసరావు

**కోదాడ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఇదే ప్రజా రవాణా సంస్థ(ఆర్టీసీ)యొక్క నినాదశీగా కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్





శ్రీనివాసరావు అన్నారు. శనివారం డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . ప్రయాణికులను సురక్షితంగా తమ తమ గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్లదే కీలకపాత్రగా అభివర్ణించారు.అందుకు డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రతి ఏటా జనవరి 24 న డ్రైవర్స్ డే గా పాటిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.డ్రైవర్స్ డే సందర్భంగా డిపోలో డ్యూటీకి వెళ్తున్న డ్రైవర్లకు గులాబీ పూలతో పాటు అరటిపండు అందించి డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లు సమాజ సేవకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని,అందుకు వారు పోషించే పాత్ర గొప్పదన్నారు. అంతేకాక నిర్ణిత సమయానికి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగలిగే శక్తి వారికి ఒక్కరికే ఉందని కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,సిబ్బంది ఉన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

**నాగారం,జనవరి 24 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని పసునూరులోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026-2027విద్యా సంవత్సరానికి ఆరవ తరగతికి వంద సీట్లకు మరియు ఏడు నుండి పదవ తరగతులలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ వెలువడిందని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన అత్యుత్తమమైన బోధనను విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్లు ఏర్పాటు చేసిందని అన్నారు. పసునూర్ మోడల్ స్కూల్ కార్పొరేట్ కు దీటుగా ఫలితాలలో ముందంజ ఉన్నదన్నారు.మోడల్ స్కూల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తుందని ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్, మధ్యాహ్న భోజనం,మినరల్ వాటర్ , బాలికలకు హాస్టల్ వసతి,హై స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్ ఎడ్యుకేషన్ తోపాటు డిజిటల్ తరగతుల నిర్వహణ,డిజిటల్ అధునాతనమైన ల్యాబ్స్ ఉన్నాయన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్.ఎమ్.ఎమ్ ఎస్ సాధించుటకు స్పెషల్ క్లాసులు,ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈఏపిసెట్,నీట్,ఐఐటిడ జేఈఈ లో ర్యాంకులు సాధించుటకు ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా, జటాధర ద్వారా స్పెషల్ క్లాసులు,తొమ్మిద వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఐటి బ్యూటీ అండ్ వెల్నెస్ వృత్తివిద్య కోర్సులలో శిక్షణ ఇస్తుంది అన్నారు.వీటాక్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పించడం, 2025-2026విద్యా సంవత్సరంలో 14 ,70,000 రూపాయల ద్వారా ఏఐ ల్యాబ్ నిర్మాణం చేయడం జరుగుతుంది,విశాలమైన ప్రాంగణంలో సకల సౌకర్యాలతో కూడిన తరగతి గదులు విశాలమైన లైబ్రరీ మరియు సబ్జెక్టుల వారిగా ల్యాబ్ సదుపాయం, నిరంతరం సీసీ కెమెరాల ద్వారా తరగతి గదులు పాఠశాల ప్రాంగణం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ,స్కూల్ విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ ) సౌకర్యం కలదని,ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టి నాణ్యమైన విద్య అందే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహణ,వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి పాఠశాలకు విద్యార్థులను తరలించేందుకు ప్రత్యేకమైన రెండు ఆర్టీసీ బస్సుల సౌకర్యం ఉందని అన్నారు. ప్రవేశ పరీక్ష షెడ్యూల్ ను విద్యార్థులు ఱఱఫ్.స్రఎర్.వశ్రీఖఅస్త్రుఖఱు. స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి కోరారు.ఓసీ విద్యార్థులు పరీక్ష ఫీజు 200 రూపాయలు,బీసీ,ఎస్సీ, ఎస్టీ,పీడబ్ల్యూడీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని



అన్నారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని హాల్ టికెట్ల డౌన్లోడ్ ఏప్రిల్ 9. ప్రవేశ రీక్ష ఏప్రిల్ 18న పరీక్ష ఉదయం 10 నుంచి 12 వరకు (ఆరో తరగతి), మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు(7 నుంచి పదో తరగతి) స్థానిక పసునూర్ మోడల్ స్కూల్లో పరీక్షా కేంద్రం ఉంటుందని అన్నారు. నాగారం,తుంగతుర్తి మండల పరిసరాలలో అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్ పల్లి, జనవరి 24( ప్రజా జ్యోతి):**

తెలంగాణలో రెండవ అతిపెద్ద శైవ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, శనివారం దేవాలయ కార్యవర్గ అధికారి మోహన్ బాబుతో కలిసి పరిశీలించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులకు సూచించారు. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వారాల రమేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సర్పంచ్ నేతకాని కృష్ణయ్య , మాదాసు నరసింహ, గడుసు శశిధర్ రెడ్డి, ఎస్సై. పందిరి విష్ణుమూర్తి, నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# బూరుగడ్డ లో ప్రారంభమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవాలు

## -ప్రత్యేక పూజలో పాల్గొన్న ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్,గ్రామ సర్పంచ్ రాధా నాగరాజు

**హుజూర్ నగర్ జనవరి 24 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలో గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్,గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు కళ్యాణ మహోచ్ఛవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాచవరం గ్రామం నుండి కనకదుర్గమ్మ గుడి,కంఠమహేశ్వరుని దేవాలయం,హిందూ స్మశాన వాటిక వరకు 8 కరెంటుపోళ్లకు లైట్లను ఏర్పాటు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య,యరగాని బిక్షం,గండు సైదులు, బత్తిని వీరబాబు,ఛిమట సైదులు,యరగాని మట్టపల్లి,గండు అంజయ్య,బత్తిని సర్వయ్య,పెండెం మట్టపల్లి,మేకపోతుల వెంకన్న,రాగం నాగయ్య,గండు మల్లయ్య,కుక్కడపు వీరయ్య,బత్తిని నరేష్,మేకపోతుల శ్రీను,గండు వెంకన్న,గడ్డం సత్యం, బత్తిని గోపయ్య,అనంతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల లబ్ధికోసం మున్సిపాల్టీ పరిధిలోని కార్మికులకే రుణమాఫీ చెక్కుల పంపిణి

### మాటలే తప్ప చేతలులేని ప్రజా ప్రభుత్వం

### చేనేత కార్మికులందరికీ వెంటనే రుణమాఫీ వర్తింప చేయాలి

### గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**మోత్కూరు జనవరి 24 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులందరికీ రుణవిముక్తి చేస్తామని దాదాపు 18 నెలల క్రితం హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇంతకాలం కాలయాపన చేసి ఇప్పుడు ఎన్నికల లబ్ధికోసం కేవలం మున్సిపాల్టీ పరిధిలోని కార్మికులకే రుణమాఫీ వర్తింప చేయడం తీవ్ర అన్యాయమని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. మోత్కూర్?లో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్వయంగా



రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించడమే కాకుండా, ఇందుకు సంబంధించి 33 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని సభావేదిక నుంచే జీఓ ఇస్తామని 18 నెలల క్రితమే ప్రకటించారని గుర్తు చేశారు. ఈ హామీ అమలు చేయాలని ఎన్నోసార్లు సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమిషనర్?ను కలిసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో నవంబర్ 20న పెద్దఎత్తున చేనేత కార్మికులు కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించగా, స్పందించిన ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖకు విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేసిందన్నారు. అయితే మళ్లీ కాలయాపన కొనసాగడంతో పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికులు నిరసన దీక్షలు చేపట్టగా, దిగివచ్చిన ప్రభుత్వం మరో 16 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్లు జీఓ ఇచ్చిందని తెలిపారు. ఇక రుణమాఫీ అమలు అవుతుందని కార్మికులు సంతోషిస్తున్న సమయంలో, ఎన్నికల లబ్ధికోసం కేవలం మున్సిపాల్టీ పరిధిలోని కార్మికులకే రుణమాఫీ వర్తింపజేసి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తోందని వెంకటనర్సు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ వెంటనే రుణమాఫీ వర్తింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అదనపు కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన డి ఆర్ ఒ జయమ్మ

**భువనగిరి జనవరి 24**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న,స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కి కేంద్ర ప్రభుత్వం ఐ.ఎ.ఎస్.గా హోదా ఖరారు చేయడంతో శనివారం రోజు డి.ఆర్.ఓ జయమ్మ, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోశాధికారి సంపూర్ణ వారి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచశీ అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.



# పచ్చిపాల మహేశ్వరి సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్టిక్ టి20 టోర్నమెంట్ కు ఎంపిక

### కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ అబూ బకర్ సిద్ధిక్

**కోదాడ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) ఆధ్వర్యంలో నిర్వహించే సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్టిక్ టి20 టోర్నమెంట్, 2026 కు కోదాడ క్రికెట్ అకాడమీ మహిళా క్రికెటర్ పచ్చిపాల మహేశ్వరి ఎంపికైన విషయం హర్షణీయం. నల్గొండ వేదికగా మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఇంట్రా నల్గొండ జిల్లా టి 20 లీగ్ ఫైనల్ మ్యాచ్ లో పచ్చిపాల మహేశ్వరి 36 పరుగులు (నాటౌట్) సాధించి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఆమె అద్భుత ఆటతీరుకు గుర్తింపుగా బెస్ట్ బ్యాటర్ అవార్డు కూడా అందుకున్నారు.ఈ ప్రతిభకు గుర్తింపుగా పచ్చిపాల మహేశ్వరిని జనవరి 27 నుండి ఫిబ్రవరి 1 వరకు వరంగల్ వేదికగా జరగనున్న సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్టిక్ టి20 టోర్నమెంట్, 2026 లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ మహిళల జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ అబూ బకర్ సిద్దిఖ్ ను, అలాగే క్రీడాకారిణి పచ్చిపాల మహేశ్వరిని కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, మండల విద్యాశాఖ అధికారి మొహమ్మద్ సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు దర్గయ్య, బడుగుల సైదులు, నాయిని నాగేశ్వరరావు, చంద శ్రీను జబ్బార్, శ్రీకాంత్, తుమ్మల సురేష్, చక్కెర రవీందర్ రెడ్డి , బాలరాజు, మాదాసు సురేష్, తదితరులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.










## అడిషనల్ కలెక్టర్ భాస్కరరావుకు శుభా కాంక్షలు తెలియజేసిన గ్రామ పాలన అధికారుల అసోసియేషన్



**భువనగిరి, జనవరి 24(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ శ్రీ ఏ భాస్కర రావు గారిని రామ పాలన అధికారుల అసోసియేషన్ టి జి ఆర్ ఎస్ ఏ మరియు టీజీటి ఎస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి,జిల్లా గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ తరపున కలిసి భాస్కర రావు కి కన్ఫామ్ ఐఏఎస్ అయినందునహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి మరియు టీజీటి ఏ రాష్ట్ర మహిళ అధ్యక్షులు శ్రీమతి రాధా,టీజీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు కొండల్ వెంకట్ రెడ్డి పల్లవి మరియు ముఖ్య నాయకులు మరియు గ్రామ పాలనాధికారుల అసోసి యేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల,బాలకృష్ణ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ దాసరి వీరన్న మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్వంత్ మరియు జిల్లా నాయకులు సురేష్ ప్రకాష్,అనిల్ సత్తయ్య చక్రవాణి,నవత,ఉమా మాధవరెడ్డి,మల్లేష్,ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## కస్తాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన:సర్పంచ్ లేదన్న సత్యం



ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామినేని హాస్పిటల్ వైద్య సిబ్బంది ఉపసర్పంచి కట్ట స్వర్ణ నరసింహ గ్రామ వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**చండూరు జనవరి 24(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ యజమాన్యంతో మాట్లాడి కస్తాల సర్పంచ్ లేదన్న సత్యం తన ఆధ్వర్యంలో శనివారం కస్తాల గ్రామ రామాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు సుమారు 200 పైగా వైద్య సేవలు అందించి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచిత మెడిసిన్ సర్పంచ్ లేదన్న సత్యం అందజేశారు. కంటి ఆపరేషన్లు ఇతర ఆపరేషన్ల కొరకు జనవరి 27 మంగళవారం రోజున బస్సు ఏర్పాటు చేసి కామినేని హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.



# మాదిగ జాతి ఆత్మగౌరవం కోసం ఎమ్మార్పీఎస్ అనునిత్యం ఉద్యమిస్తుంది...!!

## ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ.

**మోతె జనవరి 24 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని రాంపురం తండా గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గద్దె నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ అనంతరం బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష 30 సంవత్సరాల తర్వాత విజయతీరాలకు చేరుకున్నాం మాదిగ జాతి కోసం ఎస్సీ వర్గీకరణ సాధించి పెట్టిన మన అధినేత మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన జెండాకు నిర్మాణం చేసుకొని మన ఆత్మగౌరవ జెండా ఎగర వెయ్యాలని స్పష్టం చేయడం జరిగింది అంతిమంగా ఆత్మగౌరవం రాజ్యాధికారంగా అన్న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయాలని మాదిగ అమరవీరులను తలుచుకుంటూ ఆత్మగౌరవ పోరాటాలలో మీ గ్రామం ప్రథమ స్థానంలో నిర్వాలనిమాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ గారు ఎస్సీ వర్గీకరణ సాధించాడు కనుక రాంపురం తండాలో ఉన్న యువతి యువకులంతా ఎస్సీ వర్గీకరణ వినియోగించుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కరుణాకర్ మాదిగ



ఎమ్మార్పీఎస్ మోతే మండల ప్రధాన కార్యదర్శి గురుజాల వెంకన్న ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు బోర్ర సునీల్ మాదిగ బండ్ల రవి గంట వీరబాబు బండ్ల రవీందర్ గంట చిన్న వీరయ్య గంట సైదులు బండ ఎల్లయ్య బండ్ల మల్లేష్, గట్టిగండ్ల రాము ఇంద్రాల శ్రీను ఉప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు

- మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి







**హాలియా,జనవరి24(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం హాలియా మున్సిపాలిటీ సమీకృత కార్యాలయ సముదాయంలో రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ ను చదవాలన్నారు.సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు.నామినేషన్ల స్వీకరణ,స్కూటీని,ఉపసంహరణ ప్రక్రియలను ఎస్ ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయపాలన పక్కాగా పాటించాలని సూచించారు.శిక్షణ తరగతులలో మండల విద్యాధికారి ముచ్చర్ల సీనయ్య,గుండా కృష్ణమూర్తి,దాస వెంకన్న,కోడుమూరు వెంకట్రామ్ రెడ్డి,అక్కయ్య బాబు,మంచి కంటి మధు,మద్దెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగ చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్ళాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ జనవరి 24**

(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం,బిఎన్ తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగాస్టడీ మెటీరియల్ ను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిసర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డిలిహాజరై విద్యార్థుల కు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చెడు వ్యసనాలకు గురి,కాకుండా విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రుల కు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.మా పదవ తరగతి విద్యార్థులకు మంచి విద్యాబోధనలు అందించి స్పెషల్ క్లాసులు తీసుకుని,100 శాతం ఉత్తీర్ణత సాదించేలాగా కృషి చేయాలని, జిల్లాలో మంచి ర్యాంక్ వచ్చేలాగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు రచ్చ మల్లికార్జున్ గారిని ఉపాధ్యా యులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,మాజీ ఎంపిటిసిలు,మాజీ ఉప సర్పంచ్ లు మాజీ వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో షేక్ అబ్దుల్లా మృతి..

**నూతనకల్. జనవరి 24 (ప్రజా జ్యోతి):**

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిసిన వివరాల ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అబ్దుల్లా (38) గత కొన్ని సంవత్సరాలుగా లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.మృతిని కుటుంబాన్ని



ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె జహంగీర్,షకీల్ ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుంది

**ఆలేరు జనవరి 24 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ అన్నారు.శనివారం సిపిఎం ఆలేరు మున్సిపల్ పట్టణ జనరల్ బాడీ సమావేశము కాటమయ్య నగర్ లో వడ్డెమాను బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆలేరు భువనగిరి యాదగిరిగుట్ట పోచంపల్లి మోత్కూరు యాదగిరిగుట్ట చౌటుప్పల్ అన్ని మున్సిపాలిటీలలో తమ ప్రాతినిధ్యం ఉండే విధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు .కలిసివచ్చే శక్తులతో లౌకికవాద వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా మునిసిపల్ ఎన్నికల్లో ముందుకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు
ఎన్నికలంటే కేవలం ధనం మద్యం మాత్రమే చర్చకు రాకుండా ప్రజల




సమస్యలు ప్రజల మౌలిక వసతులు కల్పన ప్రధాన అజెండా ఉండే విధంగా ఎన్నికల ప్రచారం ఉండాలనిభవిష్యత్తులో ఏర్పడబోయే పాలకవర్గాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే అందులో వామపక్ష భావజాలం కలిగిన అభ్యర్థుల ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలని అలా ఉండే విధంగా సమాజంలోని అన్ని ప్రజాతంత్ర శక్తులు ఆలోచించి రానున్న ఎన్నికల్లో కులము మతము ధనం మద్యం లాంటి వాటికి లొంగకుండా నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల్లో ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ఓటర్లకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ,సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, సిపిఎం పట్టణ నాయకులు మోరీగాడి రమేష్ ,ఘనగాని మల్లేష్, మోరిగాడి మహేష్, మోరీగాడి అజయ్, చేన్న రాజేష్ ,కాసుల నరేష్ ,మోరిగాడి అశోక్ ,అంజయ్య కటకం అంజమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కాకునూరి మహేందర్



భువనగిరి,జనవరి 24

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని తారక రామ్ నగర్,32వ వార్డు కు చెందిన, సుతారి లక్ష్మి నరసమ్మ చనిపోవడం జరిగింది,వారి ఆత్మకు,శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి కాకునూరి మహేందర్,6000రూ,ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వార్డు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక సమీక్ష సమావేశం



నాంపల్లి, జనవరి,24(ప్రజా జ్యోతి):నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ మౌళిక ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు, సమస్త మండల అధికారులకు ప్రభుత్వ పథకాల అమలుపై జనవరి 31న నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశము నిర్వహించనున్నట్లు శనివారం నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ ఒక ప్రకటనలో వెల్లడించారు. మండల పరిధిలోని సమస్త మండల అధికారులు మీ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో ఏ ఫోర్ సైజు పేపర్ నందు 40 పేజీల ప్రతులను జనవరి 30న ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. జనవరి 31న జరిగే ప్రత్యేక సమీక్ష సమావేశమునకు సర్పంచులు, మండల అధికారులు సకాలంలో హాజరు కాగలరని తెలిపారు.

## వద్దిరాజు రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్, జనవరి 24 రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్రకు దేవలమ్మనాగారం బిఆర్ఎస్ పార్టీ నేతలు పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఖమ్మం వెళ్తున్న ఆయన చౌటుప్పల్ మండలం ఎల్లగిరి వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కేశేటి మహేష్, సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి, కొండ విజయ్ కుమార్, పాక రాము, పాక లక్ష్మణ్, ఇమ్రాన్, గట్టు వీరేష్, గట్టు అశోక్, సిలువేరు లింగస్వామి, సిలువేరు వెంకటేష్, గుంటి పాండురంగ తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత జాబితా నుంచి పేదల ఇండ్లను తొలగించాలి..సి.పి.ఐ(ఎం)

మోత్కూర్, జనవరి 24 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ సి.పి.ఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో నిషేధిత జాబితాలో చేర్చిన పేదల ఇండ్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ మోత్కూర్ మున్సిపల్ కమిషనర్?కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బొల్లు యాదగిరి మాట్లాడుతూ, రెక్కాడితే గాని డొక్కాడని దరిద్ర రేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చడం అన్యాయమని అన్నారు. గత ప్రభుత్వాలు పేదల దుస్థితిని గమనించి అరకొర భూములు కేటాయించి వారికి గూడు కల్పించాయని, ఆ కుటుంబాలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న సమయంలో ఇప్పుడు వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మండలంలో మొత్తం 2155 ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చారని, ఇందులో ఒక్క మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోనే 646 ఇండ్లను పి.ఓ.బి జాబితాలో చేర్చినట్లు తెలిపారు. అలాగే మండలంలోని ఇతర గ్రామాల్లోని ఇండ్లను




22(ఏ)1 కింద నమోదు చేయడం వల్ల పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితా నుంచి పేదల ఇండ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం) పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, పట్టణ కమిటీ సభ్యులు కూరెళ్ళ నరసింహ, కందుకూరి నరసింహ, మెతుకు అంజయ్య, గుండు లక్ష్మి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆలేరు జనవరి 24 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో 2026.2027 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కవిత ఇంద్రపాలీ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 16 నుండి ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమైనట్టు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ బైపీసీ గ్రూపులలో 40 సీట్ల చొప్పున 80 సీట్లు, స్కూల్ పాఠశాలలో ఐదవ తరగతికి మరో 8 సీట్లు మరియు బ్యాడ్ లక్ సీట్లు, ఆరవ తరగతి



8వ తరగతికి లకు గాను ముస్లిం మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా పరిసర ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులు ఆటలలో రాణించాలి

### గుజ్జ సింగిల్ విండో మాజీ చైర్మన్ దూడ యాదిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 24, (ప్రజాజ్యోతి) : విద్యార్థులు పాఠశాల నుంచే ఆటలలో ప్రావీణ్యం సంపాదించాలని గుజ్జ సింగిల్ విండో చైర్మన్ దూడ యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో ఉన్నత పాఠశాలకు చెందిన 75 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫార్మ్ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలలో నూ ప్రావీణ్యం పొందాల న్నారు. ప్రభుత్వ పాఠశాలల లో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర కవితా సైదులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జానయ్య, ఉపాధ్యాయులు పెంటయ్య, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, మధుసూదన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నాంపల్లి, జనవరి,24(ప్రజా జ్యోతి):కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం ప్రజలు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుల్ల సునీత, పిలుపునిచ్చారు. శనివారం మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ దేవ్ సింగ్,




మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఆర్ ప్రవీణ్ కుమార్, స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ కి సమ్మె నోటీసు సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంపదను లూటీ చేస్తూ కార్పొరేట్లకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి నెట్టడం కోసం ఈ పోరాటం చేస్తున్నామన్నారు. ఈ సమ్మె జయప్రదం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాంపల్లి గ్రామ కన్వీనర్ వంగూరి యాదయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు లలిత, శ్రీకాంత్, మరియమ్మ, వెంకటేష్, రవితేజ, ఈరమ్మ, పార్వతమ్మ, రాములమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# నీచపు వ్యాఖ్యలకు రోడ్డెక్కిన యూత్ కాంగ్రెస్: బొల్లం మల్లయ్య యాదవ్‌పై ఉగ్ర నిరసన

### ఉనికి కోసం అవాకులు--చవాకులు: బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మకు నిప్పు

### వ్యాఖ్యలు...యూత్ కాంగ్రెస్ భగ్గుమన్న నిరసన

### క్షమాపణ చెప్పకపోతే రాజకీయంగా తుడిచిపెట్టేస్తామని హెచ్చరిక

**కోదాడ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**





కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాజకీయ అవకతవకలకు ప్రజాగ్రహం ఉప్పొంగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిపై ఆయన చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం కోదాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను బహిరంగంగా దగ్ధం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఏజాజ్?, అబ్దుల్ అజీమ్?ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కోదాడలో రాజకీయ ప్రకంపనలకు దారి తీసింది.ప్రజల తీర్పును జీర్ణించుకోలేని వ్యక్తి రాజకీయ అస్తిత్వం కోల్పోయిన భయంతో దిగజారుడు వ్యాఖ్యలకు పాల్పడుతున్నాడని యూత్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాప్రతినిధులపై అసభ్య వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయిని ప్రజల ముందు మరోసారి బయటపెట్టిందని విమర్శించారు.తన ఉనికిని కాపాడుకోవడానికే బొల్లం మల్లయ్య యాదవ్ నీచపు రాజకీయాలు చేస్తున్నాడని, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పరాభవాన్ని కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు ఆడుతున్నాడని ఆరోపించారు. ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక, వ్యక్తిగత విమర్శలకే పరిమితమవడం ఆయన రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.శాసనసభ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా కూడా ఆయనలో ఎలాంటి మార్పు రాకపోవడం సిగ్గుచేటని, ఓటమి నుంచీ గుణపాఠం నేర్చుకోలేని నాయకుడు ప్రజాజీవితంలో కొనసాగడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలను కోదాడ ప్రజలు ఇక సహించరని స్పష్టం చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో బొల్లం మల్లయ్య యాదవ్?కు ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టే పరిస్థితి లేకుండా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఆయన రాజకీయ భవిష్యత్తును శాశ్వతంగా మూసివేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొల్లం మల్లయ్య యాదవ్?కు వ్యతిరేకంగా నినాదాలతో కోదాడను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, డివిజన్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్కే భాయిజాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా, ఉపాధ్యక్షుడు బాగ్దాద్, షేక్ నజీర్, జహీర్, ఖలీల్, దాదావాలి, షమ్మీ, అలీ భాయ్, ఇర్ఫాన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**నూతనకల్.జనవరి 24 (ప్రజాజ్యోతి):**

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బక్కహేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలక మండలి సమావేశంలో పాల్గొని



మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకవచ్చినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ మేరకు మండల పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ ని సన్మానించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్ ను కృష్ణ నాయక్ శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాములమ్మ మృతి పార్టీకి తీరని లోటు..

### జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్

**నూతనకల్.జనవరి 24 (ప్రజా జ్యోతి):**

పులుసు రాములమ్మ మృతి విప్లవోద్యమానికి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పులుసు రాములమ్మ మృతదేహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ 1979లో చిల్పకుంట్ల గ్రామంలో జరిగిన ప్రతి ఘటన పోరాటంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడంతో పాటు పార్టీకి ఎనలేని సేవలు చేసిందని అన్నారు.తన ఇంటిని పోరాటాల పొత్తిలిగా మార్చి ఎందరో అన్నలకు అన్నం వండిపెట్టి ఎందరో అన్నల ఆకలి తీర్చిన ఉద్యమ వీరవనిత అని అన్నారు.రాములమ్మ పార్టీకి సేవ చేస్తూనే తన కుటుంబాన్ని సరైన మార్గంలో నడిపించుకుంటూ పేదల సాధన కోసం



పనిచేయాలనే తపనతో తన ముగ్గురు కుమారులను ప్రయోజకులని చేసి సమాజ సేవ చేసే విధంగా చేసిందని పేర్కొన్నారు.రాములమ్మ అంత్యక్రియలలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# అవగాహనతో పనిచేసి ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### – శిక్షణ ప్రోగ్రాంలో కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ,జనవరి 24,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు,సిబ్బంది పూర్తి అవగాహనతో పని చేయాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా సహాయ ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిపేందుకు బుక్ లెట్స్ చదవాలని కోరారు. మునిసిపల్ పరిధిలోని 48 వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలుగా ఎంజెపి బిసి భవన్, అంబేద్కర్ ఎస్సి భవన్, సంత్ సేవాలాల్ రాగ్యనాయక్ ఎస్టి భవన్ లలో ఏర్పాటు చేశామన్నారు. మాస్టర్



ట్రైనర్స్ బాలునాయక్, గుడిపాటి కోటయ్యలు ఆర్ఓ, ఎఆర్ఓలకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానశ్వరి, టిపిఓ కె. అంజయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరిక

ఆలేరు జనవరి 24 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి సంబంధించిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 20 మంది శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పార్టీ కండువా కప్పి సాదరణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ జనరల్ జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎజాస్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, జైనువద్దీన్ ,మోహన్ రెడ్డి, భాస్కర్ ,యాదగిరి, మహేష్, జావిద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని అన్ని గ్రామాలకు మహిలసంఘ భవనాలు మంజూరు చేయాలి

**వలిగొండ జనవరి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



మండలంలోని 37 గ్రామాలకు మహిళా సంఘ భవనాలు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచుల ఫారం మండల అధ్యక్షురాలు పనుమటి మమతా అన్నారు. శనివారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వం నుండి 14 మహిళా సంఘ భవనాలు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో 10 లక్షల చొప్పున మంజూరు అయితే వాటిని ప్రత్యేకంగా మండలంలో అక్కంపెల్లి, చిత్తపురం, గొళ్ళెపెల్లి, గోరాజుపెల్లి, కంచెనపెళ్ళి, మాందాపురం, ముద్దాపురం,నర్సాపురం, పహిల్వాన్ పురం, ప్రొద్దటూరు, పులిగిల్ల, వలిగొండ, వెల్వర్తి, వేములకొండ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచుల గ్రామాలకే కేటాయించారని, బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచుల గ్రామాలకు మొండి చేయి చూపించారని, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలకు గుడా మహిళా సంఘ భవనాలు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొంతశీ శ్రీనివాస్, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, ఆవుల నర్సింహా, జడిగ బుచ్చయ్య, రాపోలు గోపి, మద్దెల మంజుల, ఎం డి సలెహ, రమణమ్మ, సునీత, మద్దెల మంజుల, జంగమ్మ, నాయకుకు ఎం డి అఫ్రోజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ టాలెంట్ లో పుట్టపాక జెడ్ పి పాఠశాల విద్యార్థి ప్రతిభ

**రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ లో రెండో ర్యాంకు సాధించిన శృతి**



**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 24, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి శృతి రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ద్వితీయ స్థానం పొంది ఔరా అనిపించారు. రాష్ట్ర ఇంగ్లీష్ టీచర్ల అసోసియేషన్, భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ పోటీలలో ప్రభుత్వ పాఠశాలల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. అందులో పుట్టపాక కు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఏ చైతన్య మీ శృతి రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు. అక్కడ నుంచి రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలో వి శృతి తన అద్భుతమైన ఇంగ్లీష్ ప్రదర్శనతో రాష్ట్రంలో రెండో స్థానం సాధించింది. విద్యార్థి శృతి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకులు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# మాకొద్దు బాబోయ్ స్పాట్ బుకింగ్ తలనొప్పి భారం

**రద్దుచేసి రైతులకు.యూరియా కొరతతీర్చండి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**

**జిల్లా కార్యదర్శి.గురుజ రామచంద్రం**

**మునుగోడు, జనవరి,24,(ప్రజా జ్యోతి)**



మునుగోడు నియోజకవర్గంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర యూరియా యాప్ ను పూర్తిగా రద్దు చేయాలని. అన్ని మండలాలకు సరిపడా యూరియాని రైతులకు అందించాలని.సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం మాట్లాడుతూ రైతులతో కలిసి ధర్నా రస్తారోకో తదనంతరం స్థానిక తాసిల్దార్ కి. వ్యవసాయ అధికారి ఎస్ పద్మజకు వినతిపత్రం అందజేసి అనంతరం ఫర్టిలైజర్.వికాస్ యోజన. యాప్.తీసుకురావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామాలలో స్మార్ట్ ఫోన్లు లేకపోవడం దానితోపాటు ఇంటర్నెట్ సర్వర్ బిజీగా ఉండడం లాంగ్వేజ్ ప్రాబ్లం తదితర సాంకేతిక సమస్యతో యూరియాను సరి అయిన సమయంలో పొందలేకపోతున్నారని యాప్ లో తలెత్తిన సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలి రైతులకు అర్థం కాని పరిస్థితులు ఆందోళన గురవుతున్నారు. అందుకని ప్రభుత్వం గతం మాదిరిగానే సొసైటీల ద్వారా మరియు. ఫర్టిలైజర్ షాపులలో యూరియాను అందుబాటులో ఉంచాలని వారుడిమాండ్ చేశారు ప్రస్తుతం వరి నాట్లు అయిపోయి నేల కావస్తున్న యూరియా అందుబాటులో లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు ఇప్పటికైనా యూరియాను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, (సర్పంచ్) మందుల పాండు సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి బిలాలు ఏఐవైఎఫ్మండల అధ్యక్షులు సతీష్ కుమార్ మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్ దుబ్బ వెంకన్న ముంత నరసింహ బైరుగొండ వెంకన్న కురుమర్తి ముత్తయ్య బి నరసింహ నందిపాటి అశోక్ జి నరసింహ అన్యాలకు సత్యనారాయణ కట్టలాలు జి నరేందర్ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఉదయ్ కుమార్ కట్కూరి లింగస్వామి మిర్యాల యాదయ్య బి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# కొయ్యలగూడెం కొత్త మండలంగా ప్రకటించాలి: కొలను శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 24 ( ప్రజా జ్యోతి**

) దేశవ్యాప్తంగా చేనేత వస్త్రాల కోసం ప్రసిద్ధి గాంచిన కొయ్యలగూడెం గ్రామాన్ని కొత్త మండల కేంద్రంగా ప్రకటించాలి అని అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కొయ్యలగూడెం గ్రామానికి చేనేత కార్మికులకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "చేనేత వస్త్రాలలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రామానికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలి" అని తెలిపారు. అతను తెలిపిన ప్రకారం, కొయ్యలగూడెం, దేవలమ్మ నాగారం, పీపల్ పహాడ్, అల్లాపురం, ఎనగంటి తండ, తుంబాయి తండ, రాచకొండ ఎల్లంబావి, ఎల్లగిరి, కైతాపురం, ధర్మోజి గూడెం, మల్కాపురం తుప్రాన్ పేట మొత్తం 16 గ్రామాలను కలిపి కొత్త మండలాన్ని ఏర్పాటుచేయాలి. ఈ విషయంపై త్వరలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి మెమోరాండం సమర్పిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# గ్రామాన్ని హరితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**నర్సరీ పనులను ప్రారంభించిన**

**సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్**

కోదాడ టౌన్, జనవరి 24 ( ప్రజా జ్యోతి):

కోదాడ మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో గల మొక్కల పెంపకం నర్సరీ పనులను శనివారం గ్రామ సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్ పాలకవర్గంతో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గ్రామంలో మొక్కలు పెంచేందుకు నర్సరీని ఏర్పాటు చేయటం అభినందనీయమని గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయటం వలన గ్రామంలో ఉన్న మహిళలకు ఉపాధి దొరుకుతుందని దీనివలన వారికి జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. అధికారులు మొక్కలను ఆరోగ్యంగా పెంచి నర్సరీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉసిరికాయల శిరీష, వార్డ్ మెంబర్లు, ఏపీవో తానియా, టిఓ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్లకుంట గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకారం



**కోదాడ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

కోదాడమండల పరిధిలోని రెడ్లకుంట గ్రామపంచాయతీ అభివృద్ధికి గ్రామ పరిధిలోని అమరావతి ఎలక్ట్రానిక్ మానిటరింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు గ్రామపంచాయతీ అభివృద్ధికి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వై అనంతరావు రెడ్లకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావుకు 50వేల రూపాయలు విరాళంగా ఇవ్వనైనది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న అమరావతి ఎలక్ట్రానిక్ మానిటరింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, 3 వార్డు మెంబర్ గుండె సత్యనారాయణ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి...

**అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ**

**హాలియా,జనవరి24(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు సమయపాలన పాటించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. శనివారం ఆయన మండల తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డుల గది ఉద్యోగుల రిజిస్టర్ పరిశీలించడంతోపాటు పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులు ఎస్ ఐ ఆర్ పనులు పర్యవేక్షణ చేపట్టారు. అనంతరం సెక్షన్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెండింగ్ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు మీసేవ



దరఖాస్తుల పురోగతి తదితర విషయాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు ఫైళ్ళ పురోగతిపై చర్చించారు. ఆయన వెంట మండల తహసీల్దార్ రఘు ఆర్ ఐ లు నవీన్,నారాయణరెడ్డి ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# రైతుల ఇక్కట్లు తెలిపి... మంత్రిని ఒప్పించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





## నియోజకవర్గ రైతులకు యూరియా కోసం ప్రత్యేక యాప్

మిర్యాలగూడ, జనవరి 24,( ప్రజాజ్యోతి ): నియోజకవర్గంలో ఉన్న ఆయకట్టు రైతాంగం యూరియా ఇబ్బందులు తొలగించేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రత్యేక యాప్ ను తీసుకువచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గం లో నాగార్జునసాగర్ ఎడమకాల పరిధిలో ఆయకట్టు ఎక్కువగా విస్తరించి ఉంది. ఇక్కడ రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ సక్రమంగా అందక రైతులు ఇబ్బందులు పడటాన్ని గమనించి శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమస్యను వివరించి నియోజకవర్గ రైతుల కోసం యాప్ లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. దీనివల్ల నియోజకవర్గంలోని ఐదు మండలాలలో యూరియా స్టాక్ రాగానే ఆయా మండల పరిధిలోని రైతులకు అందుబాటులో యూరియా దొరికేలా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే చొరవతో నియోజకవర్గం రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు భద్రత కోసం చేపట్టే కార్యక్రమాల్లో మిల్లర్స్ భాగస్వాములు కావాలి..!

## కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలపై మిల్లర్స్ అవగాహన కల్పించాలి

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జనవరి 24,( ప్రజాజ్యోతి ):**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మిర్యాలగూడ పట్టణంలో చేపట్టే కార్యక్రమాలకు రైస్ మిల్లర్స్ సహకరించాలని కార్మికులకు సరైన రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా మిల్లుల యజమాన్యాలు అవగాహన కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం మిర్యాలగూడలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్లో వివిధ మిల్లుల యాజమాన్యాలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన డిటిసి వాణి, డిటిఓ లావణ్య, మిర్యాలగూడ ఎంవీఐ చంద్రశేఖర్ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో ఉన్న 91 రైస్ మిల్లులలో సుమారు కొన్ని వేల మంది కార్మికులు పనిచేస్తున్నారనీ వీరందరికీ రోడ్డు భద్రత నియమాలతో పాటు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మిల్లర్లు అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాల బారి నుండి అనేకమంది ప్రాణాలను కాపాడుకున్న వారమవుతాం అన్నారు. ప్రధానంగా అంతర్రాష్ట్ర కార్మికులు ఎక్కువగా మిర్యాలగూడ లో పనిచేస్తున్నందున మిల్లర్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించిన వారి పట్ల, బాధ్యతారహితంగా వాహనాలను నడుపుతున్న వారి పట్ల దృష్టి సారించి నెలలో ఒకరోజు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకురావాలనీ కోరా రు. వేగం కంటే ప్రాణాలు ముఖ్యమని, మనం చేసే తొందరపాటు ఇతరుల కుటుంబాల ప్రాణాలను బలి తీసుకోవటమేనని కార్మికులకు తగిన విధంగా అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా మిల్లుల యజమాన్యాలు వివిధ సందర్భాల్లో కార్మికులకు ఇచ్చేటటువంటి బోనస్ లను వారి భద్రతను దృష్టిలో పెట్టుకుని హెల్మెట్లను, వాహనాలు నడిపే వారికి లైసెన్సులు వంటి వాటిని అందిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, రేపాల లక్ష్మీకాంతం, వెంకటరమణ చౌదరి, గుడిపాటి శ్రీనివాస్, ఎం వి ఐ మల్లికార్జున్ తోపాటు వివిధ మిల్లుల యాజమాన్యాలు పాల్గొన్నారు.





# గ్రామాన్ని హరితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### :నర్సరీ పనులను ప్రారంభించిన సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్



**కోదాడ రూరల్. జనవరి 24( ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో గల మొక్కల పెంపకం నర్సరీ పనులను శనివారం గ్రామ సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్ పాలకవర్గంతో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గ్రామంలో మొక్కలు పెంచేందుకు నర్సరీని ఏర్పాటు చేయటం అభినందనీయమని గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయటం వలన గ్రామంలో ఉన్న మహిళలకు ఉపాధి దొరుకుతుందని దీనివలన వారికి జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. అధికారులు మొక్కలను ఆరోగ్యంగా పెంచి నర్సరీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉసిరికాయల శిరీష, వార్డ్ మెంబర్లు, ఏపీవో తానియా, టిఓ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లకుంట గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకారం

**కోదాడ రూరల్.జనవరి 24( ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామపంచాయతీ అభివృద్ధికి గ్రామ పరిధిలోని అమరావతి ఎలక్ట్రానిక్ మానిటరింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు గ్రామపంచాయతీ అభివృద్ధికి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వై అనంతరావు రెడ్లకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావుకు 50వేల రూపాయలు విరాళంగా ఇవ్వనైనది. ఈ సందర్భంగా




లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న అమరావతి ఎలక్ట్రానిక్ మానిటరింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, 3 వార్డు మెంబర్ గుండె సత్యనారాయణ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లలో అనిశ్చితి

### బంగారం ధరలకు అదే కారణమంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. దీంతో, వీటికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూ ధరలు చుక్కలనంటుతున్నాయి.



అన్ని దేశాల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. భారత్‌లో గురువారం తగ్గినట్టే తగ్గిన ధరలు శుక్రవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2800 మేర, కిలో వెండి రూ.20 వేల మేర పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,720గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,46,410 వద్ద కొనసాగు తోంది. విజయవాడ, వైజాగ్‌లల్లో కూడా ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం అత్యల్పంగా రూ.1,54,320 వద్ద ట్రేడవుతోంది. నగరంలో వెండి ధరలు కూడా శుక్రవారం అమాంతం పెరిగాయి. ప్రస్తుతం కిలో వెండి రూ.3.60 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు తారస్థాయికి చేరుకున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం స్పాట్ ధర 4,989 డాలర్లు చేరింది. ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ మరోమారు విమర్శలు గుప్పించడంతో మార్కెట్ సెంటీమెంట్ దెబ్బతింది. దీంతో, ప్రభుత్వ బాండ్స్, కరెన్సీలను కాదనుకుంటున్న ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఫలితంగా ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పారిశ్రామికంగా ఉపయోగించే వెండి ధరల్లో పెరుగుదల బంగారాన్ని మించిపోతోంది. గత 12 నెలల్లో సిల్వర్ ధరలు 200 శాతం మేర పెరగ్గా బంగారం ధరలు 80 శాతం మేర పెరిగాయి.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

### పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి

### ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు

**న్యూఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

### ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం

### వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల

**ఒంగోలు**

నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ ?. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.